


## మార్పు కోసం ఢిల్లీ గర్జన.. మోదీ హఠావో.. దేశ్ కో బచావో"

### - రామ్‌లీలా మైదానంలో సీపీఐ సమరభేరి కేంద్ర ప్రభుత్వ విధానాలపై తీవ్ర నిరసన

**శ్రీకాళహస్తి,పెన్ పవర్, సెప్టెంబర్ 01:**
దేశంలో రాజకీయ మార్పు అనివార్యమని నినదిస్తూ ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో సీపీఐ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పి. హరినాథ్ రెడ్డి, జిల్లా కార్యదర్శి పి. మురళితో కలిసి తిరుపతి జిల్లా కార్యవర్గ సభ్యులు కత్తి రవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా "మార్పు కావాలి.. మార్పు రావాలి", "మోదీ హఠావో.. దేశ్ కో బచావో" అంటూ నినాదాలు చేస్తూ కేంద్ర ప్రభుత్వ విధానాలపై నిరసన వ్యక్తం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారం, ప్రజాస్వామ్య పరిరక్షణ, సామాజిక న్యాయం కోసం సీపీఐ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తుందని నాయకులు పేర్కొన్నారు.


# పెన్ పవర్
## రాయలసీమ
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా | తిరుపతి | చిత్తూరు | వై.ఎస్.ఆర్. కడప


## రెడ్‌క్రాస్‌లో విశిష్ట సేవలకు జిల్లా కలెక్టర్ రాజకుమారికి గవర్నర్ చేతుల మీదుగా బంగారు పతకం

### - బ్లడ్ స్టోరేజ్ యూనిట్, జన ఔషధి కేంద్రం, 'మీ ఇంటికి మీ డాక్టర్' వంటి సేవలకు గుర్తింపు

**నంద్యాల ప్రతినిధి పెన్ పవర్ సెప్టెంబర్ 01**
ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రజలకు విశిష్ట సేవలు అందించినందుకు నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియాకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ సయ్యద్ అబ్దుల్ నజీర్ చేతుల మీదుగా ప్రతిష్టాత్మకమైన రెడ్‌క్రాస్ బంగారు పతకం, ప్రశంసా పత్రం లభించింది. మంగళవారం విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర వార్షిక సర్వసభ్య సమావేశం ( ఏ.జీ.ఎం) లో 2024-25 సంవత్సరానికి రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో రెడ్‌క్రాస్ ద్వారా విశిష్ట సేవలు అందించిన కలెక్టర్లను గవర్నర్ సత్కరించారు.
నంద్యాల జిల్లాలో రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో బ్లడ్ స్టోరేజ్ యూనిట్ ఏర్పాటు, ప్రధానమంత్రి భారతీయ జన ఔషధి కేంద్రం ప్రారంభం, 'మీ ఇంటికి మీ డాక్టర్' కార్యక్రమం అమలు తదితర ప్రజోపయోగ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేసినందుకు కలెక్టర్ రాజకుమారికి ఈ పురస్కారం లభించింది.




## పేదల సంక్షేమమే బొజ్జల సుధీర్ రెడ్డి లక్ష్యం

- 5వ వార్డు 88వ బూత్‌లో జోరుగా పెన్షన్ల పంపిణీ
- ఎమ్మెల్యే ఆదేశాలతో అర్హులైన లబ్ధిదారులకు సకాలంలో పెన్షన్లు




**శ్రీకాళహస్తి, పెన్ పవర్, సెప్టెంబర్ 1:**
శ్రీకాళహస్తి నియోజకవర్గ అభివృద్ధి, సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ముందుకు సాగుతున్నారని టీడీపీ నాయకులు పేర్కొన్నారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు పట్టణంలోని 5వ వార్డు 88వ బూత్‌లో మంగళవారం పెన్షన్ల పంపిణీ కార్యక్రమం ఉత్సాహంగా నిర్వహించారు.సంక్షేమ ఫలాలు ప్రతి గడపకు.. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ పెన్షన్ అందేలా చర్యలు చేపడుతున్నామని ఈ సందర్భంగా నిర్వాహకులు తెలిపారు. వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు తదితర పెన్షన్ లబ్ధిదారులకు సచివాలయ సిబ్బంది పెన్షన్లను అందజేశారు.ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బందితో పాటు పెన్షన్ లబ్ధిదారులు పాల్గొన్నారు. శ్రీకాళహస్తి కోఆపరేటివ్ టౌన్ బ్యాంక్ మాజీ డైరెక్టర్ బాలు ఢిల్లీ బాబు కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులతో మాట్లాడారు.

## జాతీయ రైపిల్ షుటింగ్ పోటీలో ఉత్తమ ప్రతిభ చూపిన దువ్వూరు మనస్వి .



**గూడూరు: పెన్ పవర్, సెప్టెంబర్ 1**
17వ సౌత్ జోన్ రైఫిల్/పిస్టల్ షూటింగ్ ఛాంపియన్షిప్ 2026 ఆగస్టు 31 నుండి సెప్టెంబర్ 8 వరకు కేరళలోనితిరువనంతపురంలో జరుగుతోంది. ఈ పోటిల్లోకేరళ, కర్ణాటక,తమిళనాడు,పాండిచేరి, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఆరు రాష్టాల వారు పాల్గొన్నారు.

అందులో ఆంధ్రప్రదేశ్ లోని శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా, కోట మండలం, దొరువుకట్ట గ్రామానికి చెందిన దువ్వూరు వెంకట రమణ రెడ్డి మనువరాలుదువ్వూరు సాయి కృష్ణా రెడ్డి - హిమబిందు కుమార్తె దువ్వూరు మనశ్వి ( 12) పాల్గొన్ని 400 స్కోర్ నకు 375 స్కోర్ సాధించి జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించి రికార్డ్ సృష్టించారు.దువ్వూరు మనశ్వి ముత్తుకూరు లోని ఆదాని ఇంటర్ నేషనల్ ఇంగ్లిష్ మీడియా స్కూల్ లో 7 వ తరగతి చదువుతుంది. చిన్న తనం నుండి మనశ్వి చదువు పట్ల, క్రీడలు పట్ల"ఎంతో ప్రతిభ కనబర్చేది"మనశ్వికి తల్లి తండ్రులుఎంతో ప్రోత్సాహం అందించడం తో ఖీూా రైఫిల్ షూటింగ్ నెల్లూరు కోచ్ మనోహర్ బండికల కూడ మనశ్వి కి రైఫిల్ షూటింగ్ లో మంచి శిక్షణ ఇచ్చి ప్రోత్సాహం అందించారు.తమిళనాడు తిరుచి నందు సీబీ ఎస్ సీ సౌత్ జోన్ నందు కూడా రైఫిల్ టీం ఈవెంట్ నందు మన శ్వి ప్రతిభ కనపరచి సీబీఎస్ సీ జాతీయ పోటీలకు ఎంపిక కావటం మరియు ఎన్ ఆర్ ఏ ఐ లో కూడా జాతీయ పోటీలకు ఎంపికై సాధించి నెల్లూరు జిల్లా కు మంచి పేరు తీసుకోని వచ్చింది.
నెల్లూరు జిల్లాకు గర్వ కారణం దువ్వూరు మనశ్వి- తల్లి తండ్రులు హర్షం. రైఫిల్ షూటింగ్ నందు ఉత్తమైన ప్రదర్శన కనపరచటం పట్ల దువ్వూరు మనశ్వి తండ్రి దువ్వూరు సాయి కృష్ణ రెడ్డి, తల్లి దువ్వూరు హిమబిందు ఆనందం తో ఉప్పొంగి పోయారు. తమ కూతురు జాతీయ స్థాయి రైఫిల్ షూటింగ్ పోటీలకు ఎంపిక కావటంనెల్లూరు జిల్లా గర్వించదగ్గ విషయం కావడం విశేషం అంతే కాకుండ దువ్వూరు మనశ్వి తాత అయిన దువ్వూరు వెంకట రమణారెడ్డి తన మనవరాలు సాధించిన విజయం పట్ల హర్షం వ్యక్తం చేశారు.
మారుమూల గ్రామంలో పుట్టి నుండి జాతీయ స్థాయిలో కీర్తి పొందిన మనశ్వి.ఆంధ్రప్రదేశ్ లోని శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా లో మారు మూల గ్రామం దొరువు కట్ట నుండి ఆదాని స్కూల్ నందు7 వ తరగతి చదువుతూన్న దువ్వూరు మనశ్వి పాపను ఎఫ్ ఎస్ ఏ రైఫిల్ షూటింగ్ నెల్లూరు కోచ్ మనోహర్ బండికల సారథ్యంలో ప్రత్యేక శిక్షణ పొంది త్వరలో జరగబోయే ఢిల్లీ, హైదరాబాద్ నందు జరిగే జాతీయ స్థాయి రిఫైల్ షూటింగ్ పోటిల్లో దువ్వూరు మనశ్వి పాల్గొనున్నారు. ఉత్తమప్రతిభ ను కనపరిచివిజయం సాధించాలని తల్లి తండ్రులు,ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు, కుటుంబ సభ్యులు, గ్రామ ప్రజలు, నెల్లూరు జిల్లా ప్రజలు కోరుకుంటున్నారు.

## పేద విద్యార్థులకు 'సత్యసాయి' చేయూత

### 50 నోట్ పుస్తకాలు, పలకలు, పండ్ల పంపిణీ




**శ్రీకాళహస్తి , పెన్ పవర్, సెప్టెంబర్ 01:**
పేద కుటుంబాలకు చెందిన విద్యార్థుల విద్యాభ్యాసానికి అండగా నిలుస్తూ శ్రీ సత్యసాయి సేవా సమితి సేవా కార్యక్రమాన్ని నిర్వహించింది. స్థానిక ముత్యాలమ్మ గుడి వీధికి చెందిన సమితి ఆధ్వర్యంలో లంకమిట్ట ప్రాంతంలోని కుందేటివారివీధి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు 50 నోట్ పుస్తకాలు, 50 పలకలు, పండ్లను పంపిణీ చేశారు.
ఈ సందర్భంగా విద్యార్థులకు చిన్న కథలు చెబుతూ మంచి అలవాట్లు, క్రమశిక్షణ, విద్య ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరై, శ్రద్ధగా చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎల్. పాండురంగయ్య, జి. దామోదరం, ఎం. జయంతి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మేరీ ప్రవీణ, ఉపాధ్యాయులు జే. రమేష్, సుధీర్, పవన్, అరుణ తదితరులు పాల్గొన్నారు.

## నంద్యాలలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ చేసిన మంత్రి ఎన్ఎండి ఫరూక్

**నంద్యాల ప్రతినిధి పెన్ పవర్ సెప్టెంబర్ 01**
నంద్యాల టౌన్ 26,27 వ వార్డులలో దేవనగర్ నందు లబ్ధిదారుకు స్వయంగా ఇంటింటికి వెళ్లి పింఛన్ అందజేసిన రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ఈ సందర్భంగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ పింఛన్ పంపిణీ చేసినప్పుడు లబ్ధిదారుల కళ్ళల్లో ఆనందం కనిపించిందని అన్నారు . 200 రూపాయలు ఉన్న పెన్షన్ వేయి రూపాయలు చేసిన ఘనత చంద్రబాబు గారికే దక్కిందని అన్నారు ... అదేవిధంగా 1000/- రూపాయలు ఉన్న పెన్షన్ 2000/- చేసిన ఏకైక ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని అన్నారు గత ప్రభుత్వంలో 2000 ఉన్న పెన్షన్ ని 3000 పెంచుతూ ఐదు సంవత్సరాలు గడిపిన వైయస్ జగన్మోహన్ రెడ్డి మాట తప్పారని ... ఏట 250/-రు పెంచుతూ ప్రజలను నమ్మకద్రోహం చేశారని ... టిడిపి అధికారం చేపట్టిన వెంటనే అధినేత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు చెప్పిన మాట ప్రకారం 3000/- రు పెన్షన్ ని 4000 పెంచుతూ అదేవిధంగా మూడు నెలల ముందే ప్రతి నెల 1000 రూపాయలు చొప్పున మొత్తం కలిపి 7000 రూపాయలు అధికారం చేపట్టిన మొదటి నెలలోనే పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. అలా ప్రతినెల 1వ తేదీనే పింఛన్ ఇవ్వడం జరుగుతుందని అలాగే ఒకటవ తేదీ ఆదివారం వస్తే 31వ తేదీనే వారికి పింఛన్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు . రాష్ట్రవ్యాప్తంగా పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఈరోజు సెప్టెంబర్ 1 వ తేదీ కావడంతో నంద్యాల టౌన్ 26, 27 వ వార్డులలో దేవనగర్ వీధుల్లో పింఛన్లు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు .అలాగే నంద్యాలలో అన్ని వార్డులలో , అన్ని గ్రామాలలో ఈ కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ నాయకులు దగ్గరుండి లబ్ధిదారులకు పింఛన్ అందజేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు . అనంతరం పింఛన్ లబ్ధిదారులకు అల్పాహార విందును ఏర్పాటు చేయడం జరిగింది
ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ జెల్లిపల్లి దిలీప్ కుమార్, జెల్లిపల్లి అశోక్ కుమార్ , మాజీ కౌన్సిలర్, కార్పొరేషన్ డైరెక్టర్ దూదేకుల దస్తగిరి, జైనాబి, నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు, చూరి, మాజీ కౌన్సిలర్లు వెంకటసుబ్బయ్య, మిద్దె ఉసేని , కొండారెడ్డి, కృపాకర్, కాజా



హుస్సేన్, హరుణ్ బేగ్ , జోసఫ్ , నంద్యాల మున్సిపల్ కమిషనర్ శేషన్న, మెప్మా పీడీ వెంకట దాస్ , ఎమ్మార్వో శ్రీనివాసులు మరియు మున్సిపల్ అధికారులు , సచివాలయ సిబ్బంది , టిడిపి నాయకులకు , కార్యకర్తలకు , అభిమానులకు , ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## తొట్టంబేడులో 'ఎన్టీఆర్ భరోసా'..

### వృద్ధుల ముఖాల్లో ఆనందం!

### లబ్ధిదారులకు పెన్షన్ల పంపిణీ.. కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు



**తొట్టంబేడు, పెన్ పవర్ సెప్టెంబర్ 01:**
శ్రీరామనగర్ కాలనీలో కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆదేశాల మేరకు, టీడీపీ తొట్టంబేడు మండల అధ్యక్షులు రావిళ్ళ మునిరాజు నాయుడు సూచనలతో లబ్ధిదారులకు పెన్షన్లు అందజేశారు.
ఈ సందర్భంగా పెన్షన్లు అందుకున్న వృద్ధులు కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సీపీఎం చొరవతో 20 ఏళ్ల భూ సమస్యకు తెర

### రైతుల భూములకు హద్దులు నిర్ణయించి రాళ్లు నాటిన రెవెన్యూ అధికారులు

**శ్రీకాళహస్తి , పెన్ పవర్, సెప్టెంబర్ 01:**
గత 20 సంవత్సరాలుగా రైతులను వెంటాడుతున్న దీర్ఘకాలిక భూ సమస్యకు సీపీఎం పార్టీ చొరవతో ఎట్టకేలకు పరిష్కారం లభించిందని రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అంగేరి పుల్లయ్య తెలిపారు.వేడం పంచాయతీ పరిధిలోని చుక్కల నిడిగల్లు రెవెన్యూ గ్రామంలోని సర్వే నంబర్లు 224/17, 224/18, 224/20లోని 3.85 ఎకరాల భూమి ఎం. కృష్ణారెడ్డి ఆధీనంలో సాగులో ఉండేదని తెలిపారు. అనంతరం ఆయన తన ముగ్గురు కుమారులకు భూమిని పంచగా, అన్నదమ్ముల మధ్య ఏర్పడిన మనస్పర్థల కారణంగా గత పదేళ్లుగా ఆ భూమిలో పంటలు సాగు చేయకుండా బీడుగా వదిలేశారని పేర్కొన్నారు.ఈ సమస్యతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న సుబ్రహ్మణ్యం రెడ్డి సీపీఎం పార్టీ నాయకులను ఆశ్రయించడంతో, పార్టీ నాయకులు సమస్యను ఆర్డీవో, తహసీల్దార్ అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం నిరంతరం కృషి చేశారని అంగేరి పుల్లయ్య తెలిపారు.సీపీఎం నాయకుల కృషి ఫలితంగా మంగళవారం మండల సర్వేయర్ మురళి సహాయంతో సంబంధిత భూమిని క్షుణ్ణంగా సర్వే చేసి, వారి వారి భూములకు హద్దులు నిర్ణయించారు. అనంతరం హద్దులను సూచిస్తూ రాళ్లు నాటి భూములను సంబంధిత రైతులకు అప్పగించారు.
ఏళ్ల తరబడి సాగుకు దూరమైన భూమికి హద్దులు నిర్ణయించడంతో రైతుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. సమస్య పరిష్కారం కావడంతో రైతుల కళ్లల్లో



ఆనందభాష్పాలు కనిపించాయని అంగేరి పుల్లయ్య తెలిపారు.
ఈ కార్యక్రమంలో సీపీఎం శ్రీకాళహస్తి ప్రాంతీయ కమిటీ బాధ్యులు గంధం మణి, పార్టీ నాయకులు పెనగడం గురవయ్య, వెంకటేష్ తదితరులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం కల్పించిన అన్ని సదుపాయాలు విద్యార్థులకు అందాలి" ఎమ్మెల్యే విజయ శ్రీ "




**నాయుడుపేట: పెన్ పవర్, సెప్టెంబర్ 1**
ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు సరఫరా చేస్తున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకంలో ఎటువంటి నాణ్యత లోపాలు రాకూడదని పాఠశాల ప్రధానోపాధ్యాయులకు ఆదేశించారు. మంగళవారంఎమ్మెల్యే నాయుడుపేట పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. పాఠశాలలో విద్యార్థులకు పంపిణీ చేసిన ఆహార పదార్థాల సుచి, శుభ్రతను పరిశీలించారు. ప్రభుత్వం కల్పించిన అన్ని సౌకర్యాలు అందుతున్నాయా అని ఆరా తీశారు. ఏమైనా సమస్యలు ఉంటే చెప్పండి, వాటిని పరిష్కరిస్తానని సూచించారు. పాఠశాల గదులు, టాయిలెట్స్, పాఠశాల పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాలకు వచ్చే ప్రతి విద్యార్థి మంచి విద్యను అభ్యసించి, ఉన్నత చదువులకు వెళ్లేలావిద్యా బోధన చేస్తూ, ప్రోత్సాహం ఇవ్వాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు రఫీ, పార్టీ నాయకులు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## పేదల సంక్షేమమే లక్ష్యం.. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ

**ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆదేశాలతో 13వ యూనిట్‌లో లబ్ధిదారులకు పెన్షన్లు**

**శ్రీకాళహస్తి, పెన్ పవర్,సెప్టెంబర్ 01:**
పేదలు, వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు అండగా కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను శ్రీకాళహస్తి నియోజకవర్గ శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆదేశాల మేరకు 13వ యూనిట్ పరిధిలో లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా యూనిట్ ఇంచార్జ్ నెమళ్లూరు బుజ్జి, బూత్ ఇంచార్జిలు మెధూరు శివకుమార్, చెంబేటి బాలయ్య లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పెన్షన్లను అందజేశారు. సచివాలయ సిబ్బంది కూడా పంపిణీ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు అవసరమైన సహకారం అందించారు.పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన ధ్యేయం.. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల ఫలాలు అందించడమే లక్ష్యం" అని నాయకులు పేర్కొన్నారు.పెన్షన్ అందుకున్న లబ్ధిదారులు ప్రభుత్వానికి, ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా క్షేత్రస్థాయిలో నాయకులు, సచివాలయ సిబ్బంది సమన్వయంతో పనిచేస్తున్నారని తెలిపారు.

# దేశానికి పేరు ప్రఖ్యాతలు తెచ్చేలా సత్తా చాటాలి..

## పెద్దిరెడ్డి షేక్షావలి రెడ్డి

### నేషనల్ మెరిట్ సాధించిన క్రీడాకారులకు రూ. 75 వేల నగదు పురస్కారం అందించిన షేక్షావలి రెడ్డి



**నంద్యాల ప్రతినిధి పెన్ పవర్ సెప్టెంబర్ 1**

బాల్ బ్యాడ్మింటన్ క్రీడా పోటీల్లో అత్యంత ప్రతిభ చాటి దేశానికి ఖ్యాతి పెంచేలా కృషి చేయాలని జిల్లా బాల్ బ్యాట్మెంటన్ అసోసియేషన్ అధ్యక్షుడు, గురురాజా ఇంటర్నేషనల్ స్కూల్ డైరెక్టర్ పెద్దిరెడ్డి షేక్షావలి రెడ్డి పేర్కొన్నారు. బాల్ బ్యాడ్మింటన్ క్రీడా పోటీల్లో ప్రతిభ చూపి నేషనల్ లో మెరిట్ సాధించిన క్రీడాకారులను షేక్షావలి రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. నేషనల్ మెరిట్ సాధించ మన రాష్ట్ర ప్రభుత్వం స్పోర్ట్స్ డే సందర్భంగా ఒక్కొక్కరికి 75 వేల రూపాయలు అందించగా ఆ నగదు పురస్కారాన్ని తక్కువ చూపిన క్రీడాకారులకు షేక్షావలి రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమానికి శ్రీ గురు రాఘవేంద్ర విద్యా సంస్థల డైరెక్టర్ పెద్దిరెడ్డి మౌలాలి రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాల్ బ్యాట్మెంటన్ పోటీల్లో క్రీడాకారులు సత్తా చాటడం ఎంతో ఆనందదాయకమని తెలిపారు. జాతీయస్థాయిలో మెరిట్ సాధించడం రాష్ట్రానికి గర్వకారణం అని కొనియాడారు. ఇందులో ప్రతిభ చూపిన క్రీడాకారులైన కె.కిరణ్ కుమార్, కెఎల్వి సాయి, సురేష్, మల్లికార్జున, సుభాష్, గురు తేజలను సత్కరించారు ఈ కార్యక్రమంలో బాల్ బ్యాట్మెంటన్ అసోసియేషన్ సభ్యులు పీవీఎస్ భరణి, చోరీ ప్రసాద్, బాబు, సురేష్, శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ



**ఆళ్లగడ్డ పెన్ పవర్ ఆగష్టు 1**

ఆళ్లగడ్డ కోటపాడు గ్రామానికి చెందిన చిలుకల బిజీ తిమ్మయ్య కి మూడు లక్షల 87 వేల రూపాయలు సీఎం చంద్రబాబు చే సాంక్షన్ చేపించిన అఖిలమ్మ కి భార్గవ్ రామ్ అన్నగారికి భూమా విఖ్యాత్ అన్నగారికి కృతజ్ఞతలు ధన్యవాదాలు ఈ కార్యక్రమంలో కోటపాడు తెలుగుదేశం పార్టీ నాయకులు సాగునీటి సంఘం అధ్యక్షులు చిలుకల రామ పుల్లయ్య సుబ్బారావు తదితర తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

# శిరసంబేడులో తెలుగుదేశం పార్టీ ఇంటింట ప్రచారం





**పెళ్లకూరు, పెన్ పవర్,సెప్టెంబర్ 01**

తెలుగుదేశం పార్టీ అధిష్టానం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి అమలు చేస్తున్న రెండేళ్ల నమ్మకం అభివృద్ధి సంక్షేమ కార్యక్రమంలో భాగంగా మంగళవారం పెళ్లకూరు మండలం శిరసంబేడు గ్రామంలో సూళ్లూరుపేట ఎమ్మెల్యే డా. నెలవల విజయశ్రీ స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి రెండేళ్ల నమ్మకం అభివృద్ధి, సంక్షేమం కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ తెలుగుదేశం పార్టీ ప్రచార కార్యక్రమం నిర్వహించారు.ఇది సందర్భంగా ఎమ్మెల్యే గ్రామంలోని ప్రజలను నేరుగా కలుసుకుని,కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు,అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజల సమస్యలు,వినతులను అడిగి తెలుసుకుని,వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు వేలూరు మురళీకృష్ణా రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు సంచి కృష్ణయ్య,మళ్ళు. ప్రసాద్,స్థానిక కూటమి నాయకులు, కార్యకర్తలు,ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# విద్యుత్ శాఖ నిర్లక్ష్యంతో ఎండిన వరి పంటలకు పరిహారం ఇవ్వాలి

### ప్రతి ఎకరాకు రూ.20 వేల నష్టపరిహారం చెల్లించాలి: ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు అంగేరి పుల్లయ్య



**తొట్టంబేడు మండలం ,పెన్ పవర్, సెప్టెంబర్ 01:**

తొట్టంబేడు మండలం చేమూరులో విద్యుత్ శాఖాధికారుల నిర్లక్ష్యం కారణంగా ఎండిపోతున్న వరి పంటలకు ప్రభుత్వం తక్షణమే నష్టపరిహారం అందించాలని ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు అంగేరి పుల్లయ్య డిమాండ్ చేశారు. అసాధారణ వాతావరణ పరిస్థితులతో ఇప్పటికే రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఈ పరిస్థితుల్లో విద్యుత్ సరఫరా లోపాలతో పంటలు ఎండిపోవడం మరింత ఆందోళనకరమన్నారు.ఎండిపోయిన ప్రతి ఎకరాకు రూ.20 వేల చొప్పున పరిహారం చెల్లించాలని ఆయన కోరారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

# ..ఛలో వెలుగోడు రిజర్వాయర్... సాగునీరు, త్రాగునీటి జలాల కోసం వైసీపీ యుద్ధం.... వైసీపీ మాజీ ఎమ్మెల్యేలను రైతులను నిర్బంధించిన పోలీసులు...తగ్గేదే లేదంటున్న శిల్పా చక్రపాణి రెడ్డి..







**నంద్యాల ప్రతినిధి పెన్ పవర్ ఆగష్టు 1**

నంద్యాల జిల్లా వెలుగోడు రిజర్వాయర్ ముట్టడికి వైసీపీ నేతలు మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి ఇచ్చిన పిలుపు నేపథ్యంలో రైతు శంఖారావానికి పోలీసులు అడుగడుగునా పోలీసులు ఆంక్షలు విధించి అడ్డుకున్నారు. మాజీ ఎమ్మెల్యేలు కాటసాని రాంభూపాల్ రెడ్డి, కాటసాని రామిరెడ్డి, శిల్పా రవి చంద్రకిషోర్ రెడ్డి, శిల్పా కార్తీక్ రెడ్డి, నందికొట్కూరు ఇంచార్జ్ డా. ధారా సుధీర్, రాష్ట్ర రైతులతో తరలి వెళ్తుండగా పోలీసులు అడ్డుకోవడంతో తీవ్ర ఉద్రిక్త పరిస్థి నెలకొన్నది. సాగునీరు త్రాగునీరు సాధనకోసం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆయా గ్రామల నుండి రైతులు పెద్ద ఎత్తున ట్రాక్టర్ లతో తరలి వస్తుండగా వారిని ఎక్కడికక్కడే నిలువరించే ప్రయత్నం చేశారు పోలీసులు. రైతులపై కేసులు పెడతామని, ట్రాక్టర్లను సీజ్చేస్తామని ప్రభుత్వ అధికారులు బెదిరించినా రైతులు వెలుగోడు ముట్టడికి కథం తొక్కారు. కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర సీఈసీ మెంబర్ పి పి నాగిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే వెంకటరామిరెడ్డి, గంగుల బిజేంద్రా రెడ్డి, వైసీపీ నేతలు శిల్పా భువనేశ్వర్ రెడ్డి, నంద్యాల నియోజకవర్గ పరిశీలకుడు సూర్యనారాయణ రెడ్డి, రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి రైతు విభాగం నాయకులు, వైసీపీ సీనియర్ నాయకులు, మండల స్థాయి నాయకులు, ఎంపీపీలు, మాజీ సర్పంచ్లు, వైసీపీ శ్రేణులు, రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యేలు శిల్పా చక్రపాణి రెడ్డి, కాటసాని రాంభూపాల్ రెడ్డి, శిల్పా రవి చంద్రకిషోర్ రెడ్డి, కాటసాని రామిరెడ్డిలు మాట్లాడుతూ... వెలుగోడు రిజర్వాయర్ ముట్టడికి వెళ్తే రైతులపై కేసులు పెడతామని భయభ్రాంతులకు గురిచేసినా, ఎన్ని ఆంక్షలు విధించినా వారు ఎక్కడా వెనుకంజవేయలేదని వారి ఆవేదన ప్రభుత్వానికి తెలియజేసేందుకు తరలిరావడం జరిగిందన్నారు. కలెక్టర్ నీరు విడుదల చేస్తామని స్పష్టమైన హామీ ఇచ్చేంత వరకు రోడ్లపై నిరసన తెలియజేయడం జరిగింది. 11 టీఎంసీల వాటా నీరు వస్తే త్రాగేందుకు 5టీఎంసీలు, కేసీ కెనాల్ కు 6టీఎంసీలు నీరు అందించే అవకాశం ఉందన్నారు మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి. రైతులకు అన్యాయం జరుగుతుంటే తెలుగుదేశం నాయకులు ఒక్కరుకూడా నోరు మెదపలేదని ఇది దురదృష్టం అన్నారు. సాగునీరు త్రాగునీరు అందిస్తే ఉద్యమాలు చేయాల్సిన అవసరం తమకు లేదని పేర్కొన్నారు. పోలీసులు తమను ఎన్నిసార్లు అడ్డుకున్నా భయపడే ప్రసక్తేలేదు పోరాటం చేస్తూనే ఉంటామని స్పష్టం చేశారు. రైతులకు అన్యాయం జరిగితే సహించే ప్రసక్తేలేదన్నారు కాటసాని రాంభూపాల్ రెడ్డి.

వెలుగోడు రిజర్వాయర్ ముట్టడి ఘటనపై మాజీ ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి తీవ్రంగా స్పందించారు. పోలీసుల ఆంక్షలకు గానీ, లాఠీలకు గానీ భయపడే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. "రైతులకు సాగునీరు, తాగునీరు అందించేంతవరకు మా పోరాటం ఆగదు. అన్నదాతల హక్కుల కోసం ఎన్ని అడ్డంకులు ఎదురైనా, ఎలాంటి త్యాగాలకైనా సిద్ధం" అని స్పష్టం చేశారు. "సాగునీరు... త్రాగునీరు... మా హక్కు!మా గొంతులు ఎండిపోతున్నాయి...నీటిని విడుదల చేసి మా గొంతుల్ని, మా పొలాల్ని తడపండని!".... మాజీ ఎమ్మెల్యే శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డి కోరారు. "మా నంద్యాల జిల్లా ప్రజల త్యాగాలు, భూదానాల ఫలితంగా శ్రీశైలం ప్రాజెక్టు నిర్మిస్తే... ఈ రోజు అదే ప్రాజెక్టు పక్కనున్న మా రైతులు సాగునీరు, త్రాగునీరు కోసం రోడ్లెక్కి అడుక్కోవాలా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎవరి కోసం ఈ ప్రాజెక్టు? నాగార్జున సాగర్కు నీళ్లిస్తారు... విద్యుత్ ఉత్పాదనకు వాడతారు... తెలంగాణకు, కృష్ణా డెల్టాకు తరలిస్తారు... కానీ, ప్రాజెక్టు కోసం భూములిచ్చిన రాయలసీమ బిడ్డలకు మాత్రం ఒక్క బొట్టు నీరివ్వరా? ఇది దుర్మార్గం కాదా?" అని ప్రశ్నించారు. "'అన్నదాత సుఖీభవ' అని ప్రకటనలు చేసే ఈ కూటమి ప్రభుత్వం... నేడు అదే అన్నదాత కళ్లల్లో కన్నీరు



తెప్పిస్తోందిని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు... రాయలసీమ రైతుల కన్నీళ్లు మీ కళ్లకు కనిపించడం లేదా? అని సూటిగా పేర్కొన్నారు. శ్రీశైలానికి నీళు వచ్చినా, మా కాలువల్లో, చెరువుల్లో ఎందుకు నీళ్లు లేవు? మీకు వెలుగొండ కనిపించింది కానీ... ఈ వెలుగోడు ముఖద్వారం ఎందుకు కనిపించలేదా?" అన్నారు. రైతన్నలారా... కళ్లు తెరవండి! మన నీరు... మన హక్కు! ఇది అడిగితే వచ్చేది కాదు... పోరాడి సాధించుకోవాల్సిందని పిలుపు నిచ్చారు. ప్రభుత్వం నీళ్లివ్వకపోతే... ఈ ప్రభుత్వ మెడలు వంచి అయినా సరే మన నీటిని మనం సాధించుకుందామన్నారు. కేసులు పెడతారా? పెట్టుకోండి... కేసులకు భయపడే ప్రసక్తే లేదనిరైతులలో ధైర్యం నింపారు శిల్పా రవి చంద్ర కిశోర్ రెడ్డి.

చంద్రబాబు నాయుడు తెలంగాణాకు ముఖ్యమంత్రా లేదా ఆంధ్రప్రదేశ్ కు ముఖ్యమంత్రా అర్థం కావడంలేదని కాటసాని రామిరెడ్డి ఎద్దేవా చేశారు. శ్రీశైలంలో 170 టీఎంసీల నీరు నిల్వ ఉన్నదని మన వాటాకు నీటిని విడుదల చేసి రిజర్వాయర్లను నింపాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. నంద్యాల జిల్లా పరిధిలోని అధికార టీడీపీ ఎమ్మెల్యేలు రైతులకు సాగునీరు త్రాగునీరు అందించేందుకు సీఎంతో మాట్లాడేందుకు చొరవ చూపడంలేదో తెలియాల్సి ఉందన్నారు. వారు మూగవారిగా అయ్యారన్నారు.

# పంచేడులో రూ.7.98 కోట్లతో అభివృద్ధి

- పంచేడులో ఇంటింటికీ వెళ్లి పెన్షన్లు పంపిణీ చేసిన ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి
- రాష్ట్రంలో 62 లక్షల మందికి ప్రతి నెలా ఇంటి వద్దకే ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు
- నెల్లూరు జిల్లాలో 2.85 లక్షల మంది లబ్ధిదారులకు నెలకు రూ.125 కోట్లకు పైగా పెన్షన్లు
- పంచేడు పంచాయతీలో రెండేళ్లలో రూ.7.98 కోట్ల విలువైన అభివృద్ధి పనులు
- విద్యుత్తు, సాగునీరు, రహదారులు, డ్రెయిన్లు, తాగునీరు, ఆరోగ్యం, గృహ నిర్మాణానికి పెద్దపీట
- అర్హులకు ఇళ్లు.. రెండు హరిజనవాడల్లో ప్లాట్ల అభివృద్ధికి చర్యలు
- పంచేడుబుచ్చిరెడ్డిపాళెం రోడ్డుకు రూ.1.00 కోటి మంజూరు



**బుచ్చిరెడ్డిపాలెం పెన్ పవర్ సెప్టెంబర్ 1.**

పేదల సంక్షేమం, గ్రామాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం సమాన ప్రాధాన్యం ఇస్తోందని నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కోవూరు శాసనసభ్యులు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి తెలిపారు. సంక్షేమ పథకాలు పేదల ఇంటి ముంగిటకే చేరేలా చర్యలు తీసుకుంటూనే, గ్రామాల్లో ప్రజలు కోరుకున్న మౌలిక వసతులను కల్పిస్తున్నామని చెప్పారు. ఇందులో భాగంగా మంగళవారం ఉదయం బుచ్చిరెడ్డిపాళెం మండలం పంచేడు గ్రామంలో ఇంటింటికీ వెళ్లి లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేశారు. అనంతరం స్థానికులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

62 లక్షల మందికి ప్రతి నెలా ఇంటి వద్దకే పెన్షన్

ఎన్టీఆర్ భరోసా పథకం ద్వారా రాష్ట్రంలో దాదాపు 62 లక్షల మందికి ప్రతి నెలా ఒకటో తేదీన ఇంటి వద్దకే పెన్షన్లు అందిస్తున్నామని ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి తెలిపారు. ఒకటో తేదీ ఆదివారం అయితే ఒక రోజు ముందుగానే పంపిణీ చేస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు అంతంతమాత్రంగానే ఉన్నప్పటికీ ప్రతి నెలా తప్పకుండా పెన్షన్లు అందించడం కూటమి ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనమన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పెన్షన్ల కోసం నెలకు దాదాపు రూ.2,693 కోట్లు ఖర్చు చేస్తున్నామని తెలిపారు. నెల్లూరు జిల్లాలో 2.85 లక్షల మంది పెన్షన్ లబ్ధిదారులు ఉండగా, వారికి ప్రతి నెలా రూ.125 కోట్లకు పైగా ఖర్చు చేస్తున్నామని చెప్పారు. కూటమి ప్రభుత్వం ఇప్పటివరకు పెన్షన్ల కోసం రూ.73,506 కోట్లు ఖర్చు చేసిందని వెల్లడించారు. ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని తమ ప్రభుత్వం నిలబెట్టుకుంటోందని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమాన్ని సమర్థవంతంగా నిర్వహిస్తున్నారని ఎంపీ తెలిపారు. దేశంలో మరే రాష్ట్రంలో లేనంతగా సంక్షేమ ఫలాలను ప్రజలకు అందిస్తున్నామని చెప్పారు.

సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్

ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు సూపర్ సిక్స్ పథకాలను సూపర్హిట్ చేశామని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి తెలిపారు. సామాజిక పెన్షన్లను రూ.3.00 వేల నుంచి రూ.4.00 వేలకు, దివ్యాంగులకు రూ.6.00 వేలకు, మంచానికే పరిమితమైన వారికి రూ.15.00 వేలకు పెంచామని చెప్పారు. త్వరలో రాష్ట్రంలో మరో 3.00 లక్షల కొత్త పెన్షన్లు అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. తల్లికి వందనం, స్త్రీశక్తి, అన్నా క్యాంటీన్లు, అన్నదాత సుఖీభవ, దీపం-2, మత్స్యకారుల సేవలో, ఆటో సేవలో వంటి పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు.

పంచేడులో రూ.7 కోట్ల 98 లక్షల 89 వేలతో అభివృద్ధి పనులు

పంచేడు గ్రామస్థులు తమ దృష్టికి తీసుకొచ్చిన సమస్యల్లో దాదాపు 75 శాతానికి పైగా పనులను కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పూర్తి చేశామని ఎమ్మెల్యే శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి తెలిపారు. ఈ క్రమంలోనే గత రెండేళ్ల కాలంలో వివిధ శాఖల ఆధ్వర్యంలో మొత్తం రూ.7.98 కోట్ల నిధులతో చేపట్టిన అభివృద్ధి పనుల వివరాలను ఎమ్మెల్యే వెల్లడించారు. ఇరిగేషన్ శాఖ ఆధ్వర్యంలో రూ.24.64 లక్షలతో పలు పనులు నిర్వహించారు. ఇందులో భాగంగా రూ.4.85 లక్షలతో సదరన్ ఛానల్ పూడికతీత, అడ్డంకుల తొలగింపు, రూ.4.90 లక్షలతో పంచేడు సాగునీటి కాలువల గండ్ల పూడ్చివేత, రూ.4.96 లక్షలతో కవేటిపాళెం కాలువ పునరుద్ధరణ, రూ.4.93 లక్షలతో సదరన్ ఛానల్ ఎడమ గట్టు పునరుద్ధరణ, రూ.5.00 లక్షలతో పెనుబల్లి కాలువ పూడికతీత పనులను పూర్తి చేశారు.

పంచాయతీరాజ్ శాఖ ద్వారా రూ.96.00 లక్షల విలువైన పనులు చేపట్టినట్లు ఎమ్మెల్యే వివరించారు. రూ.15.00 లక్షలతో రెండు సీసీ రోడ్లు, రూ.15.00 లక్షలతో ఎన్ఎస్ఆర్ గిరిజన కాలనీలో మూడు సీసీ రోడ్లు నిర్మించారు. అలాగే రూ.36.00 లక్షలతో విలేజ్ హెల్త్ సెంటర్ను ఏర్పాటు చేశారు. అదనంగా సీసీ రోడ్ల నిర్మాణానికి మరో రూ.30.00 లక్షల జడ్పీ నిధులు మంజూరయ్యాయి.

గ్రామంలో విద్యుత్తు వ్యవస్థ బలోపేతానికి అత్యధికంగా రూ.4.44 కోట్లు వెచ్చించారు. రూ.3.75 కోట్లతో పంచేడు సబ్స్టేషన్ను ఏర్పాటు చేసి, నిరంతరాయంగా 24 గంటల విద్యుత్తు సరఫరా అందించేందుకు రెండు కిలోమీటర్ల మేర 11 కె.వి 33 కె.వి లైన్లను వేశారు. ఎస్సీ, ఎస్టీ సబ్ప్లాన్ కింద రూ.64.80 లక్షలతో 108 ఇళ్లకు ఉచిత సోలార్ రూఫ్టాప్ కనెక్షన్లు మంజూరు చేశారు. దీనికితోడు రూ.4.00 లక్షలతో రెండు 15 కేవి సింగిల్ ఫేజ్ ట్రాన్స్ఫార్మర్లు, రూ.40.00 వేలతో ఎనిమిది కొత్త విద్యుత్తు స్తంభాలను అమర్చారు.

తాగునీరు, డ్రెయినేజీ వసతుల కల్పనకు ఆఆర్డబ్ల్యూఎస్ శాఖ ఆధ్వర్యంలో రూ.48.16 లక్షలు కేటాయించారు.



ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో రూ.3.16 లక్షలతో మూడు సీసీ డ్రెయిన్లు నిర్మించగా, కొత్త సీసీ డ్రెయిన్ల నిర్మాణానికి మరో రూ.25.00 లక్షల జడ్పీ నిధులు మంజూరయ్యాయి. పంచేడు ప్రాంతం సుద్ద నేల కావడంతో బోర్ల విషయంలో ఇబ్బందులు తలెత్తుతున్న దృష్ట్యా, నెలన్నర క్రితమే ఒక కొత్త బోరును వేయించారు. అలాగే ఎస్సీ కాలనీలో పైపులైన్ల పునర్నిర్మాణానికి మంజూరైన రూ.20.00 లక్షల జడ్పీ నిధులతో రైతుల వరికోతలు పూర్తయిన వెంటనే పనులు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకుంటున్నారు.

నుడా (నూడా ) ద్వారా నిర్వహించే అభివృద్ధి కార్యక్రమాలకు రూ.1.75 కోట్లు వెచ్చించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఇందులో రూ.50.00 లక్షలతో సీసీ డ్రెయిన్లు నిర్మించగా, మరో రూ.75.00 లక్షలు కొత్త డ్రెయిన్ల నిర్మాణానికి మంజూరయ్యాయి. గిరిజన కాలనీలో రూ.50.00 లక్షలతో చేపట్టిన కమ్యూనిటీ హాలు నిర్మాణం ముగింపు దశకు చేరుకుందని, త్వరలోనే ఇది పూర్తవుతుందని చెప్పారు. పేదల ఆరోగ్య భద్రతకు ప్రాధాన్యమిస్తూ, ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంర్ఫ్ ) కింద ఆరు నిరుపేద కుటుంబాల వైద్య ఖర్చుల నిమిత్తం రూ.10.89 లక్షల విలువైన చెక్కులను పంపిణీ చేసినట్లు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి స్పష్టం చేశారు.

సొంతింటి కలకు పరిష్కారం

పంచేడు గ్రామంలో ఇళ్ల సమస్యపై పలువురు తన దృష్టికి తీసుకొచ్చారని ఎంపీ తెలిపారు. గత ప్రభుత్వంలో ఇళ్ల కేటాయింపుల్లో అనేక అవకతవకలు జరిగాయని, ఒకరి పేరుపై నాలుగు ఇళ్లు ఉండటం, కొందరికి అసలు ఇళ్లు కేటాయించకపోవడం వంటి సమస్యలు బయటపడుతున్నాయని చెప్పారు. అవసరమైతే కలెక్టర్ తో మాట్లాడి అర్హులైన వారికి ఇళు అందేలా చూస్తామని హామీ ఇచ్చారు. స్థానిక నాయకుల కోరిక మేరకు ముందుగా ఒక ప్రహరీ నిర్మిస్తామని హామీ ఇచ్చారు. ఇచ్చిన మాటకు కట్టుబడి మిగిలిన అవసరాలను కూడా దశలవారీగా పరిష్కరిస్తామని చెప్పారు.

గ్రామంలో సొంత స్థలాలు ఉండి ఇళ్లు లేని 65 కుటుంబాల నిర్మాణ అవసరాల కోసం ప్రభుత్వానికి హౌసింగ్ శాఖ ద్వారా ప్రతిపాదనలు పంపామని ఎమ్మెల్యే తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన అవకతవకల కారణంగా ఒక్క ఇల్లు ముగ్గురు పేర్లపై ఉండటం, అసలైన లబ్ధిదారులను తేల్చలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. ఈ అంశంపై తాను అసెంబ్లీలో కూడా మాట్లాడానని చెప్పారు. పంచేడు గ్రామంలో మరో 1 ఎకరా 30 సెంట్ల ప్రభుత్వ భూమి ఉందని, ఎమ్మార్వో తో మాట్లాడి కలెక్టర్ అనుమతి తీసుకుని రెండు హరిజనవాడల్లోని ప్రజల కోసం ప్లాట్లు వేయించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. త్వరలో అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలకు వస్తామని, ఈలోపు ఇళ్ల స్థలాల సమస్యపై చర్చిస్తామని చెప్పారు.

పంచేడుబుచ్చిరెడ్డిపాళెం రోడ్డుకు రూ.కోటి

స్థానిక ప్రజలు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న పంచేడుబుచ్చిరెడ్డిపాళెం (వయా జెండాదిబ్బ) తారు రోడ్డుకు రూ.1.00 కోటి మంజూరైందని ఎమ్మెల్యే తెలిపారు. టెండర్ల ప్రక్రియ పూర్తయిందని, త్వరలోనే పనులు ప్రారంభమవుతాయని చెప్పారు. పంచేడు గ్రామంలోని మిగిలిన సమస్యలను కూడా దశలవారీగా పరిష్కరిస్తామని, అన్ని శాఖల అధికారులు ఈ ప్రాంతంలోని సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే కోరారు. వీలైనంత త్వరగా సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# పవన్ బర్త్‌డే వేడుకల్లో ఎంపీ , ఎమ్మెల్యే సందడి







**బుచ్చిరెడ్డిపాలెం పెన్ పవర్ సెప్టెంబర్ 1.**

బుచ్చిరెడ్డిపాలెం: జనసేన అధినేత, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు బుచ్చి మండలంలో ఘనంగా జరిగాయి. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి దంపతుల సమక్షంలో జనసేన, కూటమి నాయకులు కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు.జనసేన నాయకులు చిరమణ సురేష్‌బాబు, పసుపులేటి సురేష్, జొన్నవాడ ప్రసాద్, సురేష్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. చిన్నారులతో కలిసి కేక్ కట్ చేయడం వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పవన్ కళ్యాణ్ ఆయురారోగ్యాలతో ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని నాయకులు ఆకాంక్షించారు.ద

# ఓటర్ల దరఖాస్తులకు గడువు పొడిగింపు..



**నంద్యాల ప్రతినిధి పెన్ పవర్ సెప్టెంబర్ 1:**

నంద్యాల అసెంబ్లీ నియోజకవర్గంలో కొనసాగుతున్న ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమంలో దరఖాస్తులు, అభ్యంతరాల స్వీకరణ గడువును సెప్టెంబర్ 10 వరకు పొడిగించినట్లు ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి శివ ప్రసాద్ రెడ్డి తెలిపారు.ఓటర్ల జాబితాలో పేరు చేర్పు, తొలగింపు, చిరునామా మార్పు, వివరాల సవరణ తదితర అంశాలపై సెప్టెంబర్ 10లోపు సంబంధిత బూత్ స్థాయి అధికారి లేదా ఎన్నికల నమోదు అధికారిని సంప్రదించి దరఖాస్తులు, అభ్యంతరాలు సమర్పించాలని సూచించారు. తుది ఓటర్ల జాబితాను అక్టోబర్ 9న ప్రచురించనున్నట్లు తెలిపారు. అర్హత కలిగిన ప్రతి ఓటరు తమ పేరు జాబితాలో ఉందో లేదో పరిశీలించుకోవాలని ఆయన కోరారు.

# సీఎం సార్ మా డబ్బులు మాకు ఇవ్వండి




**బుచ్చిరెడ్డిపాలెం పెన్ పవర్ సెప్టెంబర్ 1.**

బుచ్చిరెడ్డిపాలెం తాసిల్దార్ సిబ్బంది కార్యాలయము నందు నల్ల బ్యాడ్జీలును దరించి నిరసన చేపట్టారుఏపీ జేఏసీ , అమరావతి రాష్ట్ర అధ్యక్షులు పిలుపు మేరకు, ప్రభుత్వ ఉద్యోగులకు న్యాయముగా రావలసిన, పి ఆర్ సి , డిఏ ; ఎస్ & ఐ.ఆర్ ఇవ్వవలసినదిగా కోరుతూ బుచ్చి తహసిల్దారు సిబ్బంది కార్యాలయము , నందు నల్ల బ్యాడ్జిలను దరించి నిరసన చేయిపట్టారు ఈ కార్యక్రమంలో ఎస్ ఆర్ అసిస్టెంట్ విజయలక్ష్మి మండల సర్వయర్ శ్రీనివాసులు ఏ ఎస్ ఓ శ్రీనివాసులు జేఆర్ అసిస్టెంట్ సుహాసిని కోజెర్ అసిస్టెంట్ అన్వేష్ సిఓ శ్రీనివాసులు వి ఆర్ఏ ప్రకాష్ పాల్గొన్నారు

# గిరిజన కుటుంబానికి అండగా ‘పేట బ్రదర్స్’..

## శాశ్వత జీవనోపాధి కల్పన

## పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకల్లో సేవా స్ఫూర్తి..

## 4వ రోజు వినూత్న కార్యక్రమం





**శ్రీకాళహస్తి, పెన్ పవర్, సెప్టెంబర్ 01:**

జనసేన పార్టీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదినాన్ని పురస్కరించుకుని శ్రీకాళహస్తి నియోజకవర్గంలో పేట బ్రదర్స్ మిత్ర బృందం ఆధ్వర్యంలో ఐదు రోజులపాటు నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాల్లో భాగంగా నాలుగో రోజు మానవతా దృక్పథంతో చేపట్టిన కార్యక్రమం ఆకట్టుకుంది.తొట్టంబేడు మండల జనసేన నాయకులు పేట చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఓ గిరిజన కుటుంబానికి శాశ్వత జీవనోపాధి కల్పించాలనే సంకల్పంతో షాపును నిర్మించి, అందులో వ్యాపారం ఏర్పాటు చేసి అందజేశారు. స్వయం ఉపాధి ద్వారా ఆ కుటుంబం ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు ఈ కార్యక్రమం చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా పేట చంద్రశేఖర్ మాట్లాడుతూ.. పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను కేవలం సంబరాలకే పరిమితం చేయకుండా ప్రజలకు ఉపయోగపడేలా సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. శ్రీకాళహస్తి నియోజకవర్గ వ్యాప్తంగా ఐదు రోజులపాటు వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ఇందులో భాగంగా రక్తదాన శిబిరం కూడా ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు.“అవసరంలో ఉన్న కుటుంబానికి తాత్కాలిక సాయం కంటే, శాశ్వతంగా నిలదొక్కుకునేలా జీవనోపాధి కల్పించడమే లక్ష్యం అని నాయకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు పేట చంద్రశేఖర్, పేట చిరంజీవి, తేజ, గంధం శ్రీను, దినేష్, మనీ, ప్రదీప్ కుమార్, కళ్లిపూడి వెంకటేష్, నవీన్, దివాకర్, ముని చంద్ర, యుగంధర్, లక్ష్మీపతి, పసల ఎలిషా, జానీ, గోపి, రాజా తదితరులు పాల్గొన్నారు. వీర మహిళ, శ్రీకాళహస్తి టౌన్ బ్యాంక్ డైరెక్టర్ కవిత కూడా పాల్గొని కార్యక్రమానికి మద్దతు తెలిపారు.

# విద్యార్థులకు కుళ్ళిన కోడిగుడ్లు పంపిణీ

**నంద్యాల ప్రతినిధి పెన్ పవర్ ఆగష్టు 1**

నంద్యాల జిల్లా మహానంది మండలం లో విద్యార్థులకు కుళ్ళిన కోడిగుడ్లు పంపిణీ గత కొంతకాలం నుంచి చేస్తున్నట్లు విశ్వాసనీయ సమాచారం. ప్రభుత్వం విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందించే విధానంలో భాగంగా సాధారణంగా ఒక కాంట్రాక్టర్ వివిధ పాఠశాలలకు కోడిగుడ్లు నిర్నిత కాలవ్యవధిలో పంపిణీ చేయడానికి ఒప్పందం చేసుకోవడం సర్వసాధారణం. ఇందులో భాగంగానే ఒప్పందంలో పొందుపరిచిన విధంగా నాణ్యమైన, ఒప్పందంలో పేర్కొన్న పరిమాణంలో ఉన్న కోడిగుడ్లను వివిధ పాఠశాలలకు పంపిణీ చేయాల్సి ఉంది. కాంట్రాక్టర్ పంపిణీ చేసిన వాటిని పాఠశాలలకు అందించే సమయంలో సంబంధిత అధికారి లేదా స్థానిక హెచ్ఎంలు వాటి నాణ్యత/ పరిమాణం తదితర అంశాలు పరిశీలించి అనంతరం వాటిని నిలువ చేసుకోవాల్సి ఉంది. వాటిని విద్యార్థులకు కేటాయించిన మెనూ ప్రకారం అందించాల్సి ఉంది. ఇవి ఏమి పరిశీలించకుండానే కాంట్రాక్టర్ పంపిన కోడిగుడ్లను వివిధ పాఠశాలలకు దిగుమతి చేస్తున్న స్థానిక యంత్రాంగం చూసి చూడనట్లు వ్యవహరిస్తూ ఉండడంతో కుళ్ళిన, నాసిరకం కోడిగుడ్లు పంపిణీ చేస్తున్న ప్రశ్నించేవారు కరువయ్యారని ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. విద్యార్థులు ఎవరైనా ప్రశ్నిస్తే వారిని మందలిస్తున్నట్లు తెలుస్తుంది. సార్ కోడిగుడ్డు చెడిపోయింది దుర్వాసన వస్తుంది అని విద్యార్థులు ఎవరైనా సంబంధిత ఉపాధ్యాయులకు తెలియజేస్తే ఇది సర్వసాధారణం దానిని పక్కన పడేయండి అంటూ ఉచిత సలహా ఇస్తున్నట్లు సమాచారం. విద్యార్థుల తల్లిదండ్రుల కమిటీలతో పాటు స్థానిక పాఠశాల కమిటీ చైర్మన్ లు ఎంఈఓ , ప్రధానోపాధ్యాయులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు అనే విమర్శలు వెలువెత్తుతున్నాయి. విద్యార్థినీ విద్యార్థులు బయటికి చెప్పుకోలేక పౌష్టికాహారంలో భాగంగా మధ్యాహ్న భోజనంలో వారు వడ్డించిన కోడిగుడ్లను ఇష్టం వచ్చినా లేకున్నా ఆరగించడానికి సిద్ధపడుతున్నట్లు తెలుస్తుంది. కొందరు మౌనంగా వాటిని ఆరాగించకుండా పక్కకు పడేస్తున్నట్లు సమాచారం. అధికార దాహంతో సంబంధిత కాంట్రాక్టర్ విద్యార్థుల కడుపు కొడుతున్నట్లు ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. పేరుకే విద్యార్థుల తల్లితండ్రుల కమిటీలు, పాఠశాల ల చైర్మన్లు, అధికారుల పర్యవేక్షణ అనేది కేవలం పత్రికా ప్రకటనలకు మాత్రమే నని విద్యార్థినీ విద్యార్థుల ఆరోగ్య భవిష్యత్తుపై ఏమాత్రం శ్రద్ధ లేదని ప్రశ్నలు వినవస్తున్నాయి. మండలంలోని బొల్లవరం పాఠశాలలో కుళ్ళిన కోడిగుడ్లను విద్యార్థులు ఉపాధ్యాయుల సూచనల మేరకు పారవేయడం చర్చనీయంశంగా మారింది. మండల, జిల్లా స్థాయిలో ఇలాంటి కేసులు ఎన్ని ఉన్నాయో నని జిల్లా ఉన్నత స్థాయి అధికారులు దీనిపై విచారణ జరిపిస్తే పలు ఆసక్తికర





విషయాలు వెలుగులోనికి వచ్చే అవకాశం ఉన్నట్లు సమాచారం.

# మానేగుంటపాడులో శ్రీ మహాలక్ష్మి అమ్మవారి ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన

**– రూ.20 లక్షల వ్యయంతో టీటీడీ శ్రీవాణి ట్రస్టు ఆధ్వర్యంలో ఆలయ నిర్మాణం**

**– భక్తుల ఇబ్బందులకు శాశ్వత పరిష్కారం చూపడమే లక్ష్యం: ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి**

**కోవూరు పెన్ పవర్ సెప్టెంబర్ 1.**

కొడవలూరు మండలం మానేగుంటపాడు గిరిజన కాలనీలో శ్రీ మహాలక్ష్మి అమ్మవారి నూతన ఆలయ నిర్మాణానికి మంగళవారం కోవూరు శాసనసభ్యులు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి శంకుస్థాపన చేశారు. టీటీడీ శ్రీవాణి ట్రస్టు ఆధ్వర్యంలో ఐదు సెంట్ల స్థలంలో రూ.20 లక్షల వ్యయంతో ఈ ఆలయాన్ని నిర్మించనున్నారు. మానేగుంటపాడు గిరిజన కాలనీలోని శ్రీ మహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో దాదాపు పదేళ్లుగా భక్తులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆలయానికి సరైన రక్షణ లేకపోవడంతో అమ్మవారి విగ్రహంపై వర్షపు నీరు పడటం, ఆలయ పరిసరాల్లోకి డ్రైనేజీ నీరు చేరడం, పైకప్పు నుంచి పెచ్చులు ఊడిపడి భక్తులకు ఇబ్బందులు కలగడం వంటి సమస్యలు తరచూ ఎదురయ్యేవి. అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులు ఇలాంటి సమస్యలతో ఇబ్బందులు పడటం బాధాకరమని ఎమ్మెల్యే పేర్కొన్నారు.





ఈ సమస్యలను స్థానికులు తన దృష్టికి తీసుకువచ్చిన వెంటనే ఆలయ నిర్మాణానికి అవసరమైన చర్యలు చేపట్టినట్లు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి తెలిపారు. భక్తుల ఇబ్బందులకు శాశ్వత పరిష్కారం కల్పించడంతో పాటు, భక్తులకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించాలనే ఉద్దేశంతో నూతన ఆలయ నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు చెప్పారు. ఎన్నో సంవత్సరాలుగా భక్తులు ఎదురుచూస్తున్న శ్రీ మహాలక్ష్మి అమ్మవారి ఆలయ నిర్మాణ పనులు శంకుస్థాపనతో ప్రారంభం కావడం సంతోషంగా ఉందన్నారు. ఆలయ నిర్మాణాన్ని త్వరగా, నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. శ్రీ మహాలక్ష్మి అమ్మవారి ఆలయం భక్తులకు ఆధ్యాత్మిక కేంద్రంగా నిలవాలని, నిర్మాణ పనులు ఎలాంటి ఆటంకాలు లేకుండా పూర్తై అమ్మవారి ఆశీస్సులు మానేగుంటపాడు గ్రామ ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు.

# కోయవంక యానాది కాలనీ సమస్యలపై టీడీపీ రాష్ట్ర కార్యదర్శి మాసారపు సుబ్బయ్య ప్రత్యేక దృష్టి

## ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలు, రహదారుల కోసం గిరిజనుల విజ్ఞప్తి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరిస్తానని హామీ

**శ్రీకాళహస్తి,పెన్ పవర్,సెప్టెంబర్ 01:**

చిత్తూరు జిల్లాలోని కోయవంక గిరిజన (యానాది) కాలనీలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, రాష్ట్ర గిరిజన సలహా మండలి సభ్యులు, పీలేరు నియోజకవర్గ పరిశీలకులు మాసారపు సుబ్బయ్య పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీ గిరిజనులతో ఆయన మాట్లాడి వారి సమస్యలను అడిగి



తెలుసుకున్నారు.కాలనీలో ప్రధానంగా ఆర్ఓఎఫ్ఆర్ పట్టాల మంజూరు, రహదారుల నిర్మాణం చేపట్టాలని గిరిజనులు సుబ్బయ్య దృష్టికి తీసుకువచ్చారు. ఎన్నో ఏళ్లుగా ఎదుర్కొంటున్న సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపించాలని వారు కోరారు.గిరిజనుల సమస్యలను సానుకూలంగా విన్న సుబ్బయ్య.. సమస్యలను వెంటనే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, సంబంధిత అధికారులతో సమన్వయం చేసి త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే అందుబాటులో ఉన్న కొంతమంది అధికారులకు సమాచారం అందించి, కాలనీలో అవసరమైన చిన్నచిన్న మౌలిక సదుపాయాలను వెంటనే కల్పించాలని కోరారు.గిరిజనుల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని వాటి పరిష్కారానికి చొరవ చూపడంతో కాలనీ వాసులు సుబ్బయ్యకు కృతజ్ఞతలు తెలిపారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ ల రిజర్వేషన్లను 34 శాతానికి పెంచిన కూటమి ప్రభుత్వం

## వైసీపీ దుష్ప్రచారలను తిప్పికొట్టాలి.స్థానిక ఎన్నికల కు సిద్ధం కావాలి.దేశం శ్రేణులకు జిల్లా టీడీపీ సమన్వయ కమిటీ పిలుపు.

**నెల్లూరు పెన్ పవర్ సెప్టెంబర్ 1.**

తెలుగుదేశం పార్టీ సమన్వయ కమిటీ సమావేశం నెల్లూరు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బీద రవిచంద్ర అధ్యక్షతన నెల్లూరు మాగుంట లే అవుట్ లోని రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి నివాసంలో జరిగింది. ఈ సమావేశంలో ఈ క్రింది అంశములు గురించి చర్చించి తీర్మానించడం జరిగింది.

రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమమును 98.2% పూర్తిచేసి నెల్లూరు పార్లమెంటు, రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిచింది. ఈ కార్యక్రమమును మొదటి స్థానంలో నిలిపినందుకు మంత్రివర్యులు, పార్లమెంట్ సభ్యులు, శాసనసభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలకు సమావేశం కృతజ్ఞతలు తెలియజేసింది రానున్న రెండు నెలలలో మున్సిపల్, ఎంపీటీసీ , జడ్పీటీసీ , గ్రామ పంచాయతీల ఎన్నికలు రానున్నాయి. ఎన్నికలలో కూటమి పార్టీతో సమన్వయం చేసుకొని కూటమి అభ్యర్థుల విజయానికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించుకొని అమలు చేయాలని, అదే విధముగా ప్రభుత్వ విజయాలను ప్రజలలోకి తీసుకెళ్లాలని స్థానిక ఎన్నికలకు క్యాడర్ ను సమాయత్తం





చేయుటకు నియోజకవర్గాల వారీగా సమావేశాలు నిర్వహించాలని సమావేశంలో తీర్మానించడం అయినది.

ఉమ్మడి ప్రకాశం జిల్లా, నెల్లూరు, కడప జిల్లాల పరిధిలోని 4.47 లక్షల ఎకరాల సాగునీరు, 23 లక్షల మందికి త్రాగునీరు అందించే వెలిగొండ ప్రాజెక్టు తొలి దశను పూర్తిచేసి జాతికి అంకితం చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సమావేశం కృతజ్ఞతలు తెలియజేసింది.

అర్హులైన వారందరికీ ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల మంజూరు చేయాలని, అర్హులైన లబ్ధిదారులకు గృహాలు మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ సమావేశంలో తీర్మానించడం అయినది

ఎల్ నినో ప్రభావంతో తగినంత వర్షాలు కురవనందుకు జిల్లాలో సాగునీరు, త్రాగునీరు ఎద్దడి అవకాశం ఉన్నందున, ఈ ఎద్దడిని ఎదుర్కొనేందుకు అవసరమైన ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా ప్రభుత్వ యంత్రాంగాన్ని కోరుతూ సమావేశంలో తీర్మానించడం అయినది

రాష్ట్రంలో గత ప్రభుత్వ వారసత్వము వలన వచ్చిన ఆర్థిక సమస్యలు ఉన్నప్పటికీ, వీటన్నింటిని అధిగమించి చంద్రబాబు నాయుడు నాయకత్వం లో కూటమి ప్రభుత్వం పెద్ద ఎత్తున సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టింది. అదేవిధంగా విద్యా ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ కృషితో రాష్ట్రానికి అనేక పరిశ్రమలు వచ్చాయి. పెద్ద ఎత్తున పెట్టుబడులు వచ్చాయి. అయితే రాష్ట్రంలోని వైసిపి పార్టీ కూటమి ప్రభుత్వంపై లేనిపోని ఆరోపణలు చేయించి టీచర్ పోస్టుల భర్తీని ఆపాలని ఎన్ని కుట్రలు చేసినా, కోర్టులో ఎన్ని కేసులు వేసిన వాటన్నింటినీ అధిగమించి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో డీఎస్సీ నిర్వహించి 16 వేల టీచర్ పోస్టులను భర్తీ చేస్తే, అవి భర్తీ చేసిన ఏడాది తర్వాత ఆ నియామకాలలో అక్రమాలు జరిగాయని వైసీపీ నాయకులు ఆరోపణలు చేస్తున్నారు. ఈ ఆరోపణలను సమావేశం ఖండిస్తూ, ఈ విషయంలో వారికి చిత్తశుద్ధి ఉంటే నారా లోకేష్ సవాలును స్వీకరించి జగన్ మోహన్ రెడ్డి బహిరంగ చర్చకు రావాలని కోరిందిస్థానిక సంస్థల ఎన్నికలలో 34 శాతం ఉన్న రిజర్వేషన్లను 2021 వ సంవత్సరంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలలో నాటి వైసిపి ప్రభుత్వం 34 శాతం నుండి 24 శాతానికి తగ్గించింది. బీసీల రిజర్వేషన్లను మరల 34 శాతానికి పెంచిన కూటమి ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమావేశం కృతజ్ఞతలు తెలియజేసిందిఈ సమావేశం లో రాష్ట్ర దేవాదాయశాఖామాత్యులు ఆనం రామనారాయణ రెడ్డి రాష్ట్ర పురపాలక శాఖామాత్యులు పొంగూరు నారాయణ నెల్లూరు పార్లమెంట్ అధ్యక్షులు బీద రవిచంద్ర తిరుపతి పార్లమెంటు అధ్యక్షురాలు పనబాక లక్ష్మీ నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి నెల్లూరు రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి వెంకటగిరి శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ గూడూరు శాసనసభ్యులు పాసిం సునీల్ నెల్లూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర రెడ్డి పాల్గొన్నారు

# మోదీ సేవా సంకల్ప ఉత్సవం.. ప్రజల్లో వికసిత్ భారత్ సంకల్పం!

## విజయవాడలో బీజేపీ రాష్ట్ర కార్యశాల.. తిరుపతి జిల్లా నేతల పాల్గొనడం

**శ్రీకాళహస్తి ,పెన్ పవర్, సెప్టెంబర్ 01:**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని 30 రోజుల పాటు నిర్వహించనున్న సేవా సంకల్ప ఉత్సవం కార్యక్రమాలపై బీజేపీ రాష్ట్రస్థాయి కార్యశాలను విజయవాడలో ఘనంగా నిర్వహించారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యశాలకు దక్షిణాది రాష్ట్రాల సేవా సంకల్ప ఉత్సవ కార్యక్రమాల ఇన్‌చార్జి, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ మాట్లాడుతూ.. 2047 నాటికి భారతదేశాన్ని ప్రపంచ విశ్వగురువుగా నిలపాలన్న ప్రధాని మోదీ సంకల్పాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడమే సేవా సంకల్ప ఉత్సవాల ప్రధాన లక్ష్యమని తెలిపారు. 30 రోజుల పాటు నిర్వహించే వివిధ సేవా కార్యక్రమాల ద్వారా ప్రజల్లో “వికసిత్ భారత్” సంకల్పాన్ని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ మాట్లాడుతూ.. సేవా సంకల్ప ఉత్సవాలను రాష్ట్రంలోని మారుమూల ప్రాంతాల వరకు విస్తృతంగా నిర్వహించి, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అట్టడుగు వర్గాల ప్రజలకు చేరువ చేయాలని పార్టీ శ్రేణులకు సూచించారు.ప్రధాని మోదీ జన్మదినం సందర్భంగా నిర్వహించే ఈ సేవా కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ రాష్ట్ర కార్యశాలలో తిరుపతి జిల్లా నుంచి సేవా సంకల్ప ఉత్సవ కమిటీ సభ్యులు సత్యవేడు మునికృష్ణయ్య, మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, బండారు పార్థసారధి, గద్దం చెంగల్ రాజు తదితరులు పాల్గొన్నారు.



